ఆదివారం 16-6-2024

# ముందడుగు

దినపత్రిక

సంపుటి: 2 సంచిక: 1 పేజీలు: 5 | ₹6

EPAPER.MUNDADUGU.COM

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD

మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచెయొచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..

Mundadugu whatsapp:
9491114616
email: mundadugu111@gmail.com



## ఉత్తరాఖండ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

వివరాలు 2లో



## ఎన్డీఏ ప్రభుత్వం ఎప్పుడైనా కూలిపోవచ్చు

వివరాలు 2లో



## కరిగిపోతూ.. వెలుగునిచ్చే.. నాన్న

వివరాలు 4లో



## అలా ఏం కాదు..!

వివరాలు 5లో

# నీట్ పేపర్ కోసం ₹30 లక్షలు వసూలు

బీహార్ దర్యాప్తులో సంచలన విషయాలు

ఇప్పటివరకు 14 మంది అరెస్టు

ముందడుగు జాతీయం

దేశంలోని 'నీట్- యూజీ ప్రవేశ పరీక్ష 2024'లో అక్రమాలు జరిగినట్లు వస్తోన్న ఆరోపణలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. బిహార్‌లో ఈ పరీక్ష ప్రశ్నపత్రం లీకైనట్లు సమాచారం రాగా.. కేంద్రం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ దీన్ని తోసిపుచ్చింది. అయితే, తాజాగా బిహార్ ఆర్థిక నేరాల విభాగం చేపట్టిన దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. నీట్ పేపర్ లీక్ చేసినందుకు కొందరు అభ్యర్థులు రూ.30 లక్షల చొప్పున చెల్లించినట్లు బయటపడిందట. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. నీట్ ప్రశ్నపత్రం లీకేజీ ఆరోపణలపై దర్యాప్తునకు బిహార్ ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటుచేసింది. ఇందులో భాగంగానే ఇప్పటివరకు 14 మందిని అరెస్టు చేశారు. వీరిలో బిహార్ ప్రభుత్వ విభాగంలో పనిచేసే ఓ జూనియర్ ఇంజినీర్ కూడా ఉన్నాడు. పేపర్ లీక్ గ్యాంగ్‌తో కలిసి తాను అక్రమాలకు పాల్పడినట్లు ఆ జూనియర్ ఇంజినీర్ విచారణలో అంగీకరించినట్లు సమాచారం. కొందరు నీట్ అభ్యర్థుల కుటుంబసభ్యులతోనూ తాను టచ్‌లో ఉన్నట్లు చెప్పాడట. "మే 4వ తేదీన ఆ గ్యాంగ్‌లోని మాకు నీట్ ప్రశ్నపత్రం లభించింది. ఈ పేపర్ కోసం కొంతమంది అభ్యర్థుల నుంచి మేం రూ.30లక్షల నుంచి రూ.32 లక్షల చొప్పున తీసుకున్నాం. ఆ తర్వాత వారిని సేఫ్‌హౌస్‌కు తీసుకెళ్లి ప్రశ్నపత్రం చూపించాం" అని మరో ఇద్దరు నిందితులు విచారణలో అంగీకరించినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం దీనిపై విచారణ కొనసాగుతోంది. మొత్తం 13 మంది నీట్ అభ్యర్థులు ఈ పేపర్ లీక్‌లో భాగస్వాములైనట్లు అధికారులు గుర్తించారు. ఇందులో నలుగురిని ఇప్పటికే అరెస్టు చేయగా.. మరో 9 మందికి తాజాగా నోటీసులు జారీ చేశారు. సోమ, మంగళవారాల్లో విచారణకు హాజరుకావాలని ఆదేశించారు. కాగా.. ఈ తాజా ఆరోపణలపై జాతీయ టెస్టింగ్ ఏజెన్సీ ఇంకా స్పందించలేదు.




## తెలంగాణ పెవిలియన్‌ని సందర్శించిన కర్ణాటక బృందం



ముందడుగు హైదరాబాద్

బెంగుళూరులో జూన్ 15 శనివారం జరిగిన దక్షిణ్ భారత్ ఉత్సవ్-2024 సందర్భంగా కర్ణాటక పర్యాటక శాఖ మంత్రి డాక్టర్ హెచ్ కే పాటిల్, పర్యాటక కార్యదర్శి సల్మా కె ఫహీం మరియు పర్యాటక సంచాలకులు, డాక్టర్ రాంప్రసాత్ మనోహర్ మరియు ఎఫ్ కే సి సి ఐ సభ్యులు తెలంగాణ పెవిలియన్ ని సందర్శించారు. తెలంగాణ పర్యాటక శాఖ తరపున కె. అంజి రెడ్డి, జనరల్ మేనేజర్, ఎస్. ప్రభాకర్, డీటీఓ, జె. సాయిరాం, అసిస్టెంట్ మేనేజర్ పాల్గొన్నారు.



## పబ్జీ గేమ్‌లో పరిచయం

- యువకుడి కోసం అమెరికా నుంచి వచ్చిన అమ్మాయి
- బాలికకు హిందీ రాదు.. యువకుడికి ఇంగ్లీష్ రాదు

ముందడుగు జాతీయం

పబ్జీ గేమ్‌లో యూపీ ఇటావాకు చెందిన ఓ యువకుడితో అమెరికా అమ్మాయికి పరిచయం ఏర్పడింది. అంతటితో ఆగకుండా.. ఆ బాలిక యువకుడిని కలవడానికి ఇటావా వచ్చింది. అక్కడి నుంచి ఆమె రోడ్డుమార్గం ద్వారా బస్సులో ఢిల్లీకి వెలుతుండగా.. షికోహాబాద్ పోలీసులు బాలికను బస్సు నుంచి దించి విచారించారు. విచారణ అనంతరం బాలికను ఢిల్లీ మహిళా పోలీస్ స్టేషన్ కు తరలించారు. పబ్జీ ఆడుతున్నప్పుడు అమెరికన్ అమ్మాయి ఇటావా నివాసి హిమాన్షు అనే అబ్బాయితో స్నేహం చేసింది. దీంతో.. ఆ అమ్మాయి టూరిస్ట్ వీసాపై మొదట చండీగఢ్ చేరుకుంది. అక్కడ నుండి ఇటావాకు వచ్చింది. అమెరికా ఫ్లోరిడాలోని హెూమ్స్ క్రీక్ రోడ్ గ్రేస్‌విల్లే నివాసి బ్రూక్లిన్ కార్నీ అనే అమ్మాయికి పబ్జీ ఆడటమంటే ఇష్టం. పబ్జీ గేమ్ ఆడుతున్నప్పుడు.. చండీగఢ్ నివాసి యువి వాంగో అనే యువకుడితో పరిచయం ఏర్పడింది. దీంతో.. అమెరికా అమ్మాయి బ్రూక్లిన్ టూరిస్ట్ వీసాపై ఇండియా వచ్చి మూడు నెలలు చండీగఢ్‌లోని యువీ బాంగో ఫ్లాట్‌లో నివసించింది. షికోహాబాద్ పోలీస్ స్టేషన్ చీఫ్ అనిల్ కుమార్ మాట్లాడుతూ.. బాలికకు హిందీ రాదు.. యువకుడికి ఇంగ్లీష్ రాదని తెలిపారు. వారిద్దరూ గూగుల్ ట్రాన్స్‌లేటర్ ద్వారా ఒకరితో ఒకరు సంభాషించుకునేవారని పేర్కొన్నారు. మరోవైపు.. ఇంటెలిజెన్స్, ఎల్ఐయూ కూడా యువకుడిని అర్ధరాత్రి వరకు విచారించింది. అనంతరం హిమాన్షును అతని కుటుంబసభ్యులకు అప్పగించారు. మహిళా కానిస్టేబుల్‌తో పాటు అమెరికా అమ్మాయిని ఢిల్లీకి పంపించారు.

2 GENERAL NEWS జనరల్ వార్తలు

ముందడుగు

ఆదివారం,
16-6-2024,
హైదరాబాద్



# ఎన్డీఏ ప్రభుత్వం ఎప్పుడైనా కూలిపోవచ్చు

## కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖర్జున ఖర్గే జోస్యం

**ముందడుగు జాతీయం**

దేశంలోని ప్రధాని మోడీ సారథ్యంలో నడుస్తున్న సంకీర్ణ ప్రభుత్వం ఎప్పుడైనా కూలిపోయే అవకాశం ఉందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖర్జున ఖర్గే జోస్యం చెప్పారు. మోదీ ప్రభుత్వానికి మెజార్టీ లేదని, ఎన్డీఏ సర్కార్ పొరపాటున ఏర్పడిందని అన్నారు. మోదీ ప్రభుత్వం కూలిపోవాలని తాము కోరుకోవట్లేదని తెలిపారు. దేశానికి మంచి జరగాలని ఆశిస్తున్నట్లు చెప్పారు. దేశాన్ని బలోపేతం చేసేందుకు కలిసికట్టుగా పనిచేయాల్సి ఉందన్నారు. కానీ.. మంచి జరగకుండా చేయటం ప్రధాని మోదీకి అలవాటు అని విమర్శించారు. దేశం మరింత బలోపేతం అవడం కోసం తాము సహకరిస్తామని ఖర్గే పేర్కొన్నారు. మోదీ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వానికి పూర్తి సంఖ్యాబలం లేదని అన్నారు. ఎన్డీఏ సర్కారు మైనార్టీ సర్కార్ అని తెలిపారు. ఇదిలా ఉంటే ఖర్గే వ్యాఖ్యలపై ఎన్డీఏ మిత్ర పక్షాలు అసహనం వ్యక్తం చేస్తున్నాయి. గతంలో కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వాలను గుర్తు చేస్తూ విమర్శలు గుప్పించాయి. మెజార్టీ రాకుండానే పీవీ నరసింహ రావు, మన్మోహన్ సింగ్ ప్రభుత్వాలు నడిపించలేదా ? కాంగ్రెస్ చరిత్ర గురించి ఖర్గేకు గుర్తు లేదా అని జేడీయూ నేత ఒకరు ఎద్దేవా చేశారు.

# ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం

## అదుపుతప్పి లోయలో పడ్డ టెంపో... 10మంది ప్రయాణికులు మృతి



**ముందడుగు ఉత్తరాఖండ్**

ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకొంది. ప్రయాణికులతో వెళుతున్న టెంపో అదుపుతప్పి లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో దాదాపు 10 మంది ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం ఉదయం 11.30 గంటలకు 23 మంది ప్రయాణికులతో టెంపో రుద్రప్రయాగ్ వైపుగా బయలుదేరింది. ఈ క్రమంలోనే వాహనం అదుపుతప్పి లోయలో పడిపోయింది. ఈ లోయ దాదాపు 150-200 మీటర్ల లోతు ఉంటుంది. రైటోలి సమీపంలో రిషికేశ్- బద్రీనాథ్ హైవేపై ఈ ప్రమాదం చోటుచేసుకొంది. ఈ ప్రమాదంలో 10 మంది ప్రాణాలు కోల్పోగా.. 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి. వాహనం లోయలోని అలనంద నదిలో పడిపోయినట్లు తెలుస్తోంది. ఘటనా స్థలానికి చేరుకున్న రెస్క్యూ బృందం సహాయక చర్యలు చేపట్టింది. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రమాద ఘటనపై స్పందించిన ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి విచారం వ్యక్తంచేశారు. "ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నా. బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా" అని 'ఎక్స్' (ట్విటర్) వేదికగా పేర్కొన్నారు.

# శిశువు కోసం జపాన్ నుంచి రక్తం..

## ఆరోగ్యవంతమైన ఆడ శిశువు కాపాడిన వైద్యులు

**ముందడుగు హర్యానా**

అత్యంత అరుదైన రక్త సంబంధిత వ్యాధితో బాధపడుతున్న మహిళకు మృత శిశువు జన్మించకుండా కాపాడింది. వివరాల్లోకి వెళితే%ా% హర్యానాలోని గ్రామీణ ప్రాంత మహిళ ఒకరు ఏడుసార్లు గర్భం ధరించి, అన్నిసార్లూ గర్భంలోనే శిశువును కోల్పోయారు. ఎనిమిదోసారి ఆ దంపతులు న్యూఢిల్లీలోని ఎయిమ్స్‌ను సంప్రదించారు. ఆమె శరీరంలోని యాంటీబాడీస్ ఆమె గర్భంలోని శిశువుకు ముప్పుగా పరిణమిస్తున్నాయని వైద్యులు గుర్తించారు. గర్భిణి రక్తం ఆర్‌హెచ్ నెగెటివ్ గ్రూప్ అని, అది ఆమె గర్భంలోని శిశువు బ్లడ్ టైప్‌నకు భిన్నమైనదని గుర్తించారు. ఆ గర్భస్థ శిశువును ప్రాణాలతో కాపాడాలంటే, ఇంట్రాయుటెరిన్ బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూజన్ చేయడం ఒకటే ఏకైక మార్గమని నిర్ణయించారు. ఆర్‌హెచ్ నెగెటివ్ బ్లడ్ గ్రూప్‌గలవారు లక్ష మందిలో ఒకరే ఉంటారు. భారతదేశంలో ఈ రక్తంగలవారు ఒకరు కనిపించినప్పటికీ, రక్తదానం



చేయడానికి ఆ వ్యక్తి నిరాకరించారు. వెంటనే ఇంటర్నేషనల్ బ్లడ్ రిజిస్ట్రీకి సమాచారం అందించారు. జపాన్‌లోని రెడ్ క్రాస్ సొసైటీ స్పందించి, ఈ రక్తాన్ని భారత్‌కు పంపించింది. 48 గంటల్లో ఈ రక్తం న్యూఢిల్లీలోని ఎయిమ్స్‌కు చేరుకుంది. ఈ రక్తాన్ని గర్భిణి గర్భంలోని శిశువుకు ట్రాన్స్‌ఫ్యూజ్ చేశారు. ఆరోగ్యవంతమైన ఆడ శిశువు జన్మించింది.



# బహిరంగ ప్రదేశాల్లో మందు తాగితే జైలుకే

**ముందడుగు తెలంగాణ**

మందుబాబులు ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో మందు తాగితే కఠినచర్యలు తప్పవని పోలీస్ శాఖ హెచ్చరిస్తోంది. జనవాసాల్లో మద్యం సేవిస్తే మీరు జైలుకు వెళ్లాల్సిందేనని చెపుతున్నారు. విధులు మగించుకుని ఇంటికి వెళ్తూనో.. స్నేహితులతో సరదాగా మందు తాగుదామని ఇబ్బందులు తప్పవని తెలుస్తుంది. మందుబాబులు ఇంట్లోనే లేదా బార్‌లోనే కూర్చుని మద్యం సేవించండి. అలా కాదని బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతూ పోలీసుల కంట పడితే మాత్రం ఆరు నెలల జైలుశిక్ష తప్పదు. బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం నేరమంటూ హెచ్చరిస్తూ పోలీసు శాఖ తమ అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. 'బహిరంగ మద్యపానం చట్టరీత్యా నేరం. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం ప్రజలకు, స్థానికులకు ఇబ్బంది కలిగిస్తుంది. ఇలా రోడ్లపై కానీ, ఖాళీ ప్రవేశాల్లో కానీ మద్యం సేవించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఈ నేరానికి 6 నెలల వరకు జైలు శిక్ష పడుతుంది' అంటూ ట్వీట్ చేసింది. ఇలాంటి ఘటనలపై డయల్ 100కు ఫోన్ చేయాలని ప్రజలకు సూచించింది.

3 LOCALNEWS ప్రాంతీయ వార్తలు

ముందడుగు

ఆదివారం,
16-6-2024,
హైదరాబాద్




# వాట్సాప్‌లో ఈ తప్పులు చేస్తే నిషేధమే

### మీ ఖాతాను శాశ్వతంగా బ్యాన్ చేస్తారు

### ఈ వాట్సాప్ నిబంధనలను ఉల్లంఘించొద్దు

**ముందడుగు జాతీయం**

నేడు అరచేతిలో స్మార్ట్ ఫోన్ ఉన్న ప్రతి ఒక్కరూ వాట్సాప్ వాడుతుంటారు. వాట్సాప్ వినియోగదారులకు పర్సనల్, బిజినెస్ అనే రెండు రకాల ఖాతాలను అందిస్తుంది. ఈ మెసేజింగ్ యాప్ ప్రపంచవ్యాప్తంగా ఉపయోగించబడుతుంది. అయితే వాట్సాప్‌లో చేసే కొన్ని తప్పులు మీ ఖాతాను శాశ్వతంగా నిషేధించవచ్చని మీకు తెలుసా..? వాట్సాప్ సాధారణంగా తన నిబంధనలను ఉల్లంఘించినందుకు వినియోగదారుల ఖాతాలను నిషేధిస్తుంది. అయితే, వినియోగదారులు కావాలనుకుంటే వాట్సాప్ ఖాతాలను నిషేధించమని విజ్ఞప్తి చేయవచ్చు. దానికి సంబంధించిన ప్రక్రియలు కూడా ఉన్నాయి. కానీ మీరు మీ వాట్సాప్ ఖాతాలో కొన్ని తప్పులు చేస్తే, మీ ఖాతా కూడా నిషేధించవచ్చు. లోపాలు ఏమిటో తెలుసుకుందాం.

## ఈ ఖాతాను 20 కారణాల వల్ల నిషేధించవచ్చు

- ఒకటి కంటే ఎక్కువ మంది వినియోగదారుల ద్వారా ఖాతాపై రిపోర్టింగ్ వస్తే..
- బల్క్ మెసేజ్‌లలో తెలియని కంటేంటునే షేర్ చేస్తే..
- వైరస్‌లు లేదా మాల్వేర్ ఉన్న ఫైల్‌లను భాగస్వామ్యం చేయడంపై.
- నిరంతరం అనేక గ్రూప్‌లలో చేరడం.
- వేరొకరి ప్రమాణీకరణ కీతో అకౌంట్‌ను యాక్సెస్ చేయడం.
- వాట్సాప్ అనధికార వెర్షన్‌ను ఉపయోగించడంపై.
- వ్యక్తిగత డేటా దొంగిలించడంపై.
- సేవా నిబంధనల ఉల్లంఘనపై
- చట్టవిరుద్ధమైన కంటెంట్‌ను భాగస్వామ్యం చేయడంపై.
- ప్రసార జాబితా దుర్వినియోగంపై.
- థర్డ్ పార్టీ జాబితాలను ఉపయోగించడంపై.
- పుకార్ల సందేశాలను వ్యాప్తి చేయడంపై.
- పెద్దమొత్తంలో సందేశాలను పంపడానికి చట్టవిరుద్ధమైన థర్డ్ పార్టీ యాప్‌ను ఉపయోగించడంపై.
- ఏదైనా వినియోగదారుని వారి అనుమతి లేకుండా గ్రూప్‌లో యాడ్ చేయడం.
- ఎక్కువ సందేశాలను ఏకకాలంలో ప్రసారం చేయడంపై.
- నకిలీ మెసేజ్‌లను గ్రూప్స్‌లో,ఇ తర వాటిలో ప్రచారం చేయడం.
- తక్కువ సమయంలో ఎక్కువ గ్రూప్‌లు, పరిచయాలకు సందేశాలను పంపడం.
- ఒకేసారి ఎక్కువ గ్రూప్‌లను సృష్టించడం.
- నిబంధనలను పదేపదే ఉల్లంఘించడంపై.
- వాట్సాప్ ఖాతా ద్వారా భద్రతాపరమైన బెదిరింపులు రావడంపై.
- వాట్సాప్ ప్రతి నెలా మిలియన్ల కొద్దీ ఖాతాలను నిషేధిస్తుంది వాట్సాప్. వ్యక్తుల సమాచారం కోసం, కంపెనీ రూపొందించిన నిబంధనలను వినియోగదారు ఉల్లంఘించినప్పుడు, వాట్సాప్ చేసిన మార్గదర్శకాలు, నిబంధనల గురించి తెలుసుకోండి. పొరపాటున కూడా దానిని అతిక్రమించవద్దు. మార్గదర్శకాలు, నిబంధనలను ఉల్లంఘించడం వలన మీ ఖాతా పూర్తిగా నిషేధించబడవచ్చని గుర్తించుకోండి.

# దేశంలోనే తెలంగాణ సీఎం అత్యధిక జీతం

**అతి తక్కువ జీతం త్రిపుర సీఎం**

**అసెంబ్లీలో జీతాలు పెంచుకునే అవకాశం**

**జీతాలతో పాటు పలు సదుపాయాలు**





**ముందడుగు జాతీయం**

దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులకు వేర్వేరుగా వేతనాలు ఉంటాయి. వెలువడుతున్న నివేదికల ప్రకారం.. అన్ని రాష్ట్రాల్లోనూ ముఖ్యమంత్రికి బస, వాహనం, భద్రతతోపాటు దేశ విదేశాల్లో ఎక్కడికైనా వెళ్లే వెసులుబాటు ఉంటుంది. అంతే కాకుండా మంచి జీతం కూడా ఇస్తారు. ఒడిశా ముఖ్యమంత్రికి దాదాపు రూ. 1.60 లక్షల జీతం ఇస్తారు. అతను, అతని క్యాబినెట్ సహచరులకు ఒడిశా మంత్రుల జీతాలు, అలవెన్సుల చట్టం 1952 ప్రకారం జీతాలు చెల్లిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి జీతం నెలకు రూ. 3,35,000గా నిర్ణయించారు.

### త్రిపుర సీఎంకు అతి తక్కువ జీతం

ముఖ్యమంత్రి చాలా తక్కువ జీతం పొందే రాష్ట్రాల్లో ఒడిశా కూడా ఉంది. త్రిపుర సీఎం దేశంలోనే అత్యల్ప జీతం రూ. 1.05 లక్షలు పొందుతున్నప్పటికీ, తెలంగాణ సీఎం అత్యధికంగా రూ. 4.10 లక్షల వేతనం పొందుతున్నారు. ఇది 2014లో ఏర్పడింది. అత్యధిక వేతనాల విషయంలో ఢిల్లీ రెండో స్థానంలో ఉండగా, సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు రూ. 3.90 లక్షలు వేతనంగా చెల్లిస్తున్నారు. దేశంలోని అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌కు చెందిన సీఎం యోగి ఆదిత్యనాథ్ జీతం దేశవ్యాప్తంగా ఉన్న ముఖ్యమంత్రులలో మూడవ స్థానంలో ఉన్నారు. వీరికి వేతనం కింద రూ. 3.60 లక్షలు చెల్లిస్తున్నారు. త్రిపుర లాంటి ఇద్దరు ఎంపీలను గోవా ఎన్నుకున్నప్పటికీ, త్రిపుర సీఎం కంటే గోవా సీఎం జీతం ఎక్కువ. గోవా ముఖ్యమంత్రి జీతం రూ. 2,20,000.

### రాష్ట్రాల వారీగా చూస్తే...

త్రిపుర ముఖ్యమంత్రికి రూ. 1,05,500, నాగాలాండ్ సీఎంకు రూ. 1,10,000, మణిపూర్ సీఎంకు రూ. 1,20,000 జీతం తీసుకుంటారు. అస్సాం సీఎంకు రూ. 1,25,000, అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రికి రూ. 1,33,000, మేఘాలయ ముఖ్యమంత్రికి రూ. 1,50,000 జీతం ఉంది. ఒడిశా ముఖ్యమంత్రికి రూ. 1,60,000, ఉత్తరాఖండ్ సీఎంకు రూ. 1,75,000, రాజస్థాన్ ముఖ్యమంత్రికి రూ. 1,75,000, కేరళ ముఖ్యమంత్రికి రూ. 1,85,000 జీతం ఉంది.

### అసెంబ్లీలో జీతాలు నిర్ణయం

ప్రస్తుతం దేశంలో మొత్తం 28 రాష్ట్రాలు, ఎనిమిది కేంద్రపాలిత ప్రాంతాలు ఉన్నాయి. రాష్ట్ర అసెంబ్లీ నిర్ణయించినందున ప్రతి రాష్ట్ర ముఖ్యమంత్రి జీతం భిన్నంగా ఉంటుంది. ముఖ్యమంత్రి జీతానికి కేంద్ర ప్రభుత్వానికి, పార్లమెంటుకు ఎలాంటి సంబంధం లేదు. ఈ వేతనాన్ని పెంచాలనే నిబంధన కూడా ఉంది. ముఖ్యమంత్రి జీతంలో డియర్‌నెస్ అలవెన్స్, ఇతర అలవెన్సులు కూడా ఉంటాయి.

### రాష్ట్రాల వారీగా ఏ సీఎంకు ఎంత జీతం?

| | |
|---|---|
| తెలంగాణ ముఖ్యమంత్రి | రూ. 4,10,000 |
| ఢిల్లీ ముఖ్యమంత్రి | రూ. 3,90,000 |
| ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి | రూ. 3,65,000 |
| మహారాష్ట్ర ముఖ్యమంత్రి | రూ. 3,40,000 |
| ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి | రూ. 3,35,000 |
| గుజరాత్ ముఖ్యమంత్రి | రూ. 3,21,000 |
| హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి | రూ. 3,10,000 |
| హర్యానా ముఖ్యమంత్రి | రూ. 2,88,000 |
| జార్ఖండ్ ముఖ్యమంత్రి | రూ. 2,55,000 |
| మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి | రూ. 2,30,000 |
| ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి | రూ. 2,30,000 |
| పంజాబ్ ముఖ్యమంత్రి | రూ. 2,30,000 |
| గోవా ముఖ్యమంత్రి | రూ. 2,20,000 |
| బీహార్ ముఖ్యమంత్రి | రూ. 2,15,000 |
| పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి | రూ. 2,10,000 |
| తమిళనాడు ముఖ్యమంత్రి | రూ. 2,05,000 |
| కర్ణాటక ముఖ్యమంత్రి | రూ. 2,00,000 |
| సిక్కిం ముఖ్యమంత్రి | రూ. 1,90,000 |
| ఒడిషా ముఖ్యమంత్రి | రూ. 1,60,000 |

## పాక నైపుణ్యంపై మీట్ & గ్రీట్ ఈవెంట్




**ముందడుగు హైదరాబాద్**

ఇటీవల ముంబైలో చిత్రీకరించబడిన మాస్టర్‌చెఫ్ ఇండియా - తెలుగు సీజన్లో పాల్గొన్న ఇరు తెలుగు రాష్ట్రాలకు చెందిన మాస్టర్‌చెఫ్ ల పాక నైపుణ్యంపై %హూనూ% కేఫ్, మాస్టర్‌చెఫ్ ఇండియా - తెలుగు సహకారంతో శనివారం జూన్ 15 న హైదరాబాద్ శేర్లింగంపల్లిలో ఉన్న శిల్పా వ్యాలీ లోని %హాశీంశీ% కేఫ్ లో మీట్ %డ% గ్రీట్ కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో మాస్టర్‌చెఫ్ ఇండియా - తెలుగు పోటీదారులు శాయం, అశ్విని, రోహిత్, నీతూ, అమ్జాద్ లాలా, అఖిల్ మరియు రాగా లతో పాటు పోటీలో విజేతగా నిలిచిన అనంతపూర్ కి చెందిన మహబూబ్ విన్ బాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి జీవిత ప్రయాణాలు, వారు ఎదుర్కొన్న సవాళ్లు, వారి ఆహార తయారీలో ప్రేరణల గురించి అభిమానులతో పంచుకున్నారు. ప్రతిభావంతులైన మాస్టర్‌చెఫ్ ఇండియా - తెలుగు విజేతలు, సందర్శకులతో మీట్ %డ% గ్రీట్ ఈవెంట్‌ను నిర్వహించడం మాకు చాలా ఆనందంగా ఉంది" అని %హూనూ% కేఫ్ వ్యవస్థాపకుడు వెల్లంకి చరణ్ అన్నారు.

4 SPECIAL NEWS ప్రత్యేక వార్తలు
ముందడుగు
ఆదివారం, 16-6-2024, హైదరాబాద్



# కరిగిపోతూ వెలుగునిచ్చే.. నాన్న

**కన్నీటి చుక్క కనబడనియ్యని మహానీయుడు**

**ఆయన జీవితం కుటుంబానికే అంకితం**

**ఫాదర్స్ డే సందర్భంగా ముందడుగు ప్రత్యేక కథనం..**

***నాన్నా అంటే ఒక అభయం.. నాన్నా అంటే ఒక అండ.. నాన్నా అంటే ఒక ధైర్యం.. అసలే నాన్నే కుటుంబానికి ఒక భరోసా.. అమ్మ గోరు ముద్దులు తినిపిస్తుంది కాని... నాన్నా మాత్రం తన బిడ్డ చేతి పట్టుకొని సమాజాన్ని చూపిస్తాడు.. సమాజంలో ఏలా బతకాలో నేర్పిస్తాడు.. తన పిల్లలు నవ్వుతుంటే ఆనందిస్తాడు, తన పిల్లలు ఎదుగుతుంటే ఉప్పొంగిపోతాడు.. తన కుటుంబం కోసం జీవితం చివరి వరకు కొవ్వొత్తిలా కరిగిపోతూ తన భార్యపిల్లలకు నిరంతరం వెలుగును ఇచ్చే మహానీయుడు నాన్నా.. అందుకే నాన్నా వర్ణించలేని, విలువకట్టలేని మహెూన్నత వ్యక్తి..***

ముందడుగు హైదరాబాద్

నాన్న తన కుటుంబం కోసం కనిపించని ఎన్నో త్యాగాలు చేస్తాడు. వారి భవిష్యత్తే ప్రధానంగా ఆలోచిస్తూ, వారికోసమే బంగారు కలలు కంటాడు. కొన్నిసార్లు నాన్న కఠినంగా ప్రవర్తించవచ్చు, కటువుగా మాట్లాడవచ్చు కాని ఆయన ప్రేమ మాత్రం కల్మశం లేనిది. చాలా మంది పిల్లలు ఎదిగాక తన జీవితంలో రియల్ హీరో తమ నాన్నే అని గర్వంగా చెపుతుంటారు. ఎందుకంటే బిడ్డల ఎదుగుదలకు నాన్న పడిన కష్టం ఆయనకు మాత్రం తెలుసు.. ఏ తండ్రి ఐనా కొడుకు విషయంలో కొంత కఠినంగా వ్యవహరిస్తాడేమో గానీ తన కూతురు విషయంలో మాత్రం ఎవరూ ఏమన్నా అస్సలు సహించడు. తన కూతురులోనే ఆయన తన తల్లిని చూసుకుంటాడు. అమితమైన ప్రేమను కురిపిస్తాడు. తనను అల్లారు ముద్దుగా గుండెల మీద ఎత్తుకొని పెంచుతాడు. కూతురు పెద్దయ్యాక తనకూ ఏ కష్టం రాకూడదని అన్ని విధాల తగినవాడి కోసం చూసి పెళ్లి చేసి పంపిస్తాడు. తన కూతురు తన నుంచి విడిపోయే క్షణం ఆ తండ్రి అనుభవించే బాధ, భావోద్వేగం ఎవరూ అనుభవించరు. కొడుకు విషయంలో ఎంతో బాధ్యతగా వ్యవహరిస్తాడు. కొడుకు ఉన్నతంగా ఎదిగేందుకు తన శక్తికి మించి శ్రమిస్తాడు. ఉన్నతంగా ఎదిగిన తన కొడుకును చూసి ఎంతో గర్వపడతాడు. అందరికీ తన కొడుకు గురించే చెప్పుకుంటాడు. కొడుకు విజయాల్లోనే తన విజయాలు చూసుకొని మురిసిపోతాడు. ఒక తల్లిలా తండ్రి నవమాసాలు మోసి కనకపోవచ్చు, కానీ తన బిడ్డలను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటాడు. కడదాకా తోడుంటాడు. సృష్టిలో అందరికన్నా గొప్ప మనిషి నాన్నే..



## నేను డాక్టర్ అవ్వడానికి కారణం నాన్నే

మా నాన్న పుట్టినరోజే నేను పుట్టాను. అది నా అదృష్టం అనుకోవాలి. ఎందుకంటే ఇప్పటికి ప్రతి సంవత్సరం ఇద్దరం కలిసే పుట్టిన రోజు జరుపుకుంటాము. నాకు "ప్రతిభా లక్ష్మి" అని పేరు పెట్టింది మా నాన్ననే.. నేను డాక్టర్ అవ్వాలి అని ప్రోత్సహించి, చదివించింది కూడా మా నాన్నే. ఇప్పటి వరకు నన్ను ఒక్క సారి కూడా ఒక్క మాట అనలేదు. ఒక్క దెబ్బ కొట్టింది లేదు. నన్ను "మమ్మీ" అని తప్ప ఇప్పటి వరకు నా పేరుతో ఎప్పుడూ పిలవలేదు. ఎప్పుడు ఏ ఇబ్బంది ఉంది అన్నా, అది ఏ అర్ధరాత్రి అయినా, తెల్లవారు ఝామునే అయినా, క్షణం కూడా ఆలోచించకుండా వచ్చి, నాకు సహాయంగా ఉండే ఒకే ఒక వ్యక్తి మా నాన్న. నా ప్రతి ఎదుగుదలలో మా నాన్నే నాకు స్పూర్తి..

- డా.. ప్రతిభాలక్ష్మి ఎండి. గాంధీ ఆసుపత్రి

## నాలో నిత్యం ధైర్యాన్ని నింపేవాడు నాన్న



మా నాన్న ఏనాడు కూడా మగ పిల్లలను పుట్టలేదని ఫీల్ అవ్వలేదు. ఆడపిల్లల్ని మగపిల్లలుగా పెంచారు. ఎంత ధైర్యాన్ని ఇస్తారంటే ప్రపంచం మొత్తం ఎదురొచ్చినా నువ్వు ఒక్కదానివే నిలబడగాలి అని చెప్పే వ్యక్తి. ఇంకా చెప్పాలి అంటే మాకు మొండి ధైర్యాన్ని నేర్పింది ఆయనే. దునియా మొత్తం మిమ్మల్ని చూడాలి. మీరంటే భయపడాలి ఆడపిల్లను చూసి ఎగతాళి చేసే వారిని మీరు కొట్టి వచ్చిన తప్పులేదు అని చెప్పే గొప్ప వ్యక్తి ఎవరి గురించి తప్పుగా మాట్లాడించేవారు కాదు ఎందుకంటే అసలు నెగిటివ్ అనేది ఇష్టం ఉండదు కదా మా నాన్న ఎప్పుడూ సీరియస్ గా ఉండటం మాకు తెలియదు. మా నాన్న ఎప్పుడూ చిన్న పిల్లలతో స్నేహం చేస్తారు. ఎందుకంటే వాళ్లకి కల్లాకపడం తెలియదు అనేవారు. మా నాన్న ఎప్పుడూ కూడా ఒక మాట చెప్తారు రూపాయి ఖర్చు అవుతుందని ఆలోచించకు నీకు చేతనైతే సహాయం చేయి అని చెప్తూ ఉంటారు ఎవరి గురించి తప్పుగా ఆలోచించకు ఎవరి గురించి తక్కువ చేసి మాట్లాడకు అని గొప్పగా చెప్పే వ్యక్తి మా నాన్న

- ఉడుతనేని హిమబిందు. రేడియో జాకీ



## నా ప్రతి సంతోషానికి కారణం నాన్నే

నాన్న ఈ పదానికి అర్థం చెప్పే అంత పెద్దదాన్ని అయితే నేను కాదు. కానీ మా నాన్న లేకపోతే ఇవాళ నేను ఇలా ఉండేదాన్ని కాదు ఉండను కూడా. ఆడపిల్లకి తండ్రి ఇచ్చే భరోసా, నమ్మకం తండ్రి ఇచ్చే ప్రేమ ప్రపంచంలో ఎవ్వరు ఇవ్వలేరు. ఎన్నో తప్పులు చేశాను కానీ ఒక్క రోజు నన్ను తిట్టలేదు మా నాన్న. తప్పు చేస్తేనే కదా తప్పు నుంచి నువ్వు నేర్చుకున్నది ఏం పర్వాలేదు నేనున్నానని వెనకాల దాన్ని సరిదిద్దుకో అని నమ్మకం కలిగించాడు. చిన్నతనంలో ఎన్నో స్కూలు సంవత్సరానికి ఒక స్కూలు మారాల్సిన పరిస్థితి అంత అల్లరి పిల్లను నేను అన్ని గొడవలు తెచ్చేదాన్ని కానీ ఒక దెబ్బ వేయలేదు. తాను ఎంత కష్టపడినా కానీ ఆ కష్టం కళ్ళల్లో కనిపించకుండా అల్లారు ముద్దుగా పెంచాడు. నేను ఏ నిర్ణయం తీసుకున్న ఆలోచించే తీసుకుంటాను ఒకవేళ నిర్ణయం తప్పైనా దాన్ని అలా సర్దుకోవాలో నేర్పించారు ఎలా బతకాలో నేర్పించారు ఎలా నడుచుకోవాలో నేర్పించారు. ఇవాళ నా ప్రతి సక్సెస్ లోనూ నా ప్రతి సంతోషంలోనూ నా జీవితంలో ప్రతిక్షణం ఇలా అన్నానంటే కారణం కేవలం మా నాన్న.

- గుంటి అపర్ణ. ప్యాషన్ డిజైనర్

5 MOVIE NEWS సినిమా

ముందడుగు

ఆదివారం, 16-6-2024, హైదరాబాద్



## తొలి సన్నివేశం అమితాబ్‌తో..

నాగ్ అశ్విన్ దర్శకత్వంలో ప్రభాస్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న తాజా చిత్రం కల్కి2898ఏడీ'. సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్‌గా వస్తున్న ఈ చిత్రంలో భారీ తారాగణం భాగస్వామ్యమైంది. ఈ సినిమా ఇదే నెల 27న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్రబృందం ఓ ఆంగ్ల మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చింది. ఇందులో డైరెక్టర్ నాగ్ ఆశ్విన్ ఆసక్తికర విషయాలు చెప్పారు. నేను దర్శకుడిగా మారి తక్కువ కాలమే అవుతోంది. అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్ వంటి వారిది ఇండస్ట్రీలో నాలుగు దశాబ్దాల ప్రస్థానం. అలాంటి ఎంతో మంది పెద్ద స్టార్స్ కల్కి'లో నటించారు. అంతటి గొప్ప నటులకు నేను సీన్స్ వివరించటం సిల్లీగా అనిపించింది. ఈ సినిమా కోసం తొలి సన్నివేశాన్ని అమితాబ్‌తో తీశాను. ఆయన ఇందులో మంచి పోరాట సన్నివేశాల్లో కనిపిస్తారు. అమితాబ్, కమల్ హాసన్‌లు ఎంత ఎత్తుకు ఎదిగినా నేర్చుకునే తత్వాన్ని కలిగి ఉంటారు. అదే వాళ్ల గొప్పతనం" అని వివరించారు నాగ్ అశ్విన్. ఇంకా ప్రభాస్, దీపికా పదుకొణెలకు ఉన్న స్టార్‌డమ్‌ను దృష్టిలో ఉంచుకొని, అభిమానులకు వాళ్ల నుంచి ఏం కావాలో అలానే చూపించాను. ఈ చిత్రాన్ని పన్నెండేండ్ల పిల్లలు కూడా ఇష్టపడేలా తీశాను. యాక్షన్ సన్నివేశాలను పిల్లలు ఎంజాయ్ చేస్తారు' అని తెలిపారాయన. మరోవైపు, ఈ సినిమాకు సంబంధించి ప్రచార కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. ఈ సినిమా కోసం ప్రత్యేకంగా రూపొందించిన బుజ్జి' వాహనం దేశవ్యాప్తంగా చక్కర్లు కొడుతోంది. ప్రస్తుతం జైపూర్‌లో ఉందీ కార్. ఈ చిత్రానికి సంబంధించిన మరో అప్‌డేట్‌ను మేకర్స్ ఇచ్చారు. భైరవ యాంథమ్' పేరుతో ఓ సాంగ్ రెడీ చేశారు. ఫుల్ సాంగ్ ఆదివారం రానుండగా, ప్రోమోను శనివారం విడుదల చేశారు మేకర్స్. సినిమాలో ఈ సాంగ్ కథలో అంతర్భాంగా ఉండనున్నదట. ఈ సాంగ్‌కు సంబంధించి ప్రమోషనల్ వీడియోలో ప్రభాస్.. పంజాబీ గాయకుడు దిల్జీత్ దోసాంజేతో కలిసి కనిపించనున్నాడు.

### ఇండిపెండెన్స్ డే కానుకగా

## డబుల్ ఇస్మార్ట్

రామ్ పోతినేని కథానాయకుడిగా వస్తున్న చిత్రం డబుల్ ఇస్మార్ట్'. ఆయన సరసన కావ్యా థాపర్ నటిస్తోంది. సంజయ్ దత్ ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. అలీ, గెటప్ శ్రీను తదితరులు కూడా ఇందులో భాగస్వామ్యం అవుతున్నారు. ఈ సినిమా ఇస్మార్ట్ శంకర్'కు సీక్వెల్‌గా రూపొందుతున్న విషయం తెలిసిందే. స్టార్ దర్శకుడు పూరీ జగన్నాథ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తూ చార్మితో కలిసి నిర్మిస్తున్నారు. గత మార్చిలోనే విడుదల చేయాలనుకున్నప్పటికీ చిత్రీకరణ పూర్తి కాకపోవటంతో వాయిదా వేశారు. తాజాగా ఈ సినిమాను వచ్చే ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకున్నామని చిత్రబృందం శనివారం అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా విడుదల చేసిన కొత్త పోస్టర్ ఆకర్షణీయంగా ఉంది. ఇండిపెండెన్స్ డే ఈ సినిమా విడుదలకు సరైన సమయం. స్వాతంత్ర్య దినోత్సవమైన గురువారం సెలవు దినం. ఆ తర్వాత వచ్చే సోమవారం రక్షాబంధన్ సందర్భంగానూ మరో హాలీ డే సినిమాకు కలిసి రానుంది' అని మేకర్స్ తెలిపారు. పాన్ ఇండియా స్థాయిలో తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదలకు సిద్ధమవుతున్న ఈ సినిమాకు సంగీతం: మణిశర్మ; సినిమాటోగ్రఫీ: సామ్ కె నాయుడు, జియాని జియాన్నెలి.





## అలా ఏం కాదు..!

ఇటీవల విడుదలైన హరోం హర' సినిమాలో కథానాయికగా నటించిన మాళవిక శర్మ. సుధీర్ బాబుకు జోడీగా కనపడిన ఆమె నటనకి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. కుప్పం ప్రాంతానికి చెందిన గ్రామీణయువతి పాత్ర పోషించిన ఈ ముంబై భామ, చీరకట్టులోనూ ఎంతో అందంగా కనపడ్డారు. అయితే సినిమా ప్రచార కార్యక్రమాల్లో భాగంగా జరిపిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి ఆమె హాజరు కాలేదు. సినిమా విడుదల అనంతరం కూడా ఆమె ఎక్కడా కనిపించటం లేదు. దాంతో కావాలనే మాళవిక ప్రచార కార్యక్రమాలకు దూరంగా ఉంటోదని గుసగుసలు మొదలయ్యాయి. సినిమాలో ఆమె పాత్ర ప్రథామర్థంలో కొన్ని సన్నివేశాలు, కనులెందుకో' అనే పాటకే పరిమితం కావడం ఇందుకు ప్రధాన కారణమని పుకార్లు పుట్టుకొస్తున్నాయి. తాజాగా ఈ విషయంపై స్పష్టతనిచ్చిన చిత్ర వర్గాలు అలా' ఏం కాదని అసలు విషయాన్ని చెప్పుకొచ్చాయి. హరోం హర'లో అధ్యాపకురాలి పాత్రలో కనపడిన మాళవిక, వాస్తవ జీవితంలో విద్యార్థి పాత్ర పోషిస్తున్నారట. ప్రస్తుతం లా' విద్యను అభ్యసిస్తున్నారామె. దానికి సంబంధించిన పరీక్షలు జరుగుతుండటం మూలాన ఆమె సినిమా ప్రచార కార్యక్రమాలకు హాజరుకాలేకపోయారు. నేల టికెట్' సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టిన మాళవిక శర్మ, మార్చిలో విడుదలైన భీమా' సినిమాతో ఇప్పటికే ఈ ఏడాదిలో ఓసారి ప్రేక్షకుల ముందుకొచ్చారు.



## కమిటీ కుర్రోళ్లు టీజర్ విడుదల

నిహారిక కొణిదెల సమర్పణలో రూపొందుతున్న చిత్రం కమిటీ కుర్రోళ్లు'. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్, శ్రీ రాధ దామోదర్ స్టూడియో పతాకాలపై పద్మజ, కొణిదెల, జయలక్ష్మి అడపాక నిర్మిస్తున్నారు. సందీప్ సరోజ్, యశ్వంత్ పెండ్యాల తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. ఎదు వంశీ దర్శకత్వం వహించిన ఈ సినిమా టీజర్‌ను కథానాయకుడు నితిన్ ఆన్‌లైన్‌లో విడుదల చేయగా, దీనికి సంబంధించి ఓ కార్యక్రమాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు చిత్ర నిర్మాతలు. ఈ కార్యక్రమంలో నిహారిక మాట్లాడుతూ గ్రామీణ నేపథ్యంలోని భావోద్వేగాలతో రానున్న ఈ సినిమాలో ఎనిమిదేళ్ళ నుండి కలిసి పెరిగిన కొంతమంది యువకుల జీవితాల్లోని ఘటనలు తెరమీద కనపడతాయి. పదకొండు మంది కొత్తవారితో చేసిన ఈ సినిమాలో పదకొండు జీవితాలు కనపడతాయి. చూసిన ప్రతి ఒక్కరూ సినిమాలోని ఏదో ఒక పాత్రతో తమని తాము పోల్చుకుంటారు. త్వరలోనే ట్రైలర్ విడదల చేయనున్నాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మాత ఫణి అడపాక, సంగీత దర్శకుడు అనుదీప్ దేవ్, ఎగ్జిక్యూటివ్ నిర్మాత మన్యం రమేష్, ఫైట్ మాస్టర్ విజయ్ పాల్గొన్నారు.